# పిల్లికూన

ఇంకా నేను నిద్రమంచంమీద నుండి లేవనేలేదు. ఇంతలో మా పిన్ని నన్ను లేపి "లతా ఇంకా ఎంతసేపు నిద్ర, అమ్మకు పురుడు వచ్చింది. నీ బుల్లి తమ్ముడిని చూద్దుగానిరా" అంటూ సంతోషముతో నన్ను ఎత్తుకొని పురిటి గదిలోకి తీసుకవెళ్లింది. అక్కడ అంతా హడావిడిగావుంది. ఇరుగు, పొరుగువాళ్లు, చుట్టాలు, స్నేహితులువచ్చి అమ్మని, తమ్ముణ్ణి, చూచివెడుతున్నారు. నేను దగ్గరకు వెళ్లిచూచాను. చిన్న చిన్న కాళ్లు చేతులు ఆడిస్తూ, పచ్చటి శరీరము నల్లని జుట్టు బుల్లినోరు, తమ్ముడు ముద్దు వస్తున్నాడు.

అందరు తమ్ముణ్ణిగురించే మాట్లాడుతూ ఉన్నారు. మా ఇంటి ప్రక్కవిడ నాకేసిచూసి "లతా నీ పని అయిందిలే. నీ ఆటలు ఇంక సాగవులే ఇంక నువ్వు మా కొద్దు. మీ తమ్ముడినే ఆదరిస్తాం" అంది నవ్వుతూ. నా మనస్సు చిన్నబోయింది. నా సంతోషము మరుక్షణమే మాయమైంది. నేను అయిదు సంవత్సరాలనుంచి ఆక్రమించిన స్థానం ఈనాడు ఈకొత్త తమ్ముడు ఆక్రమించుకొని, నన్ను అమ్మ నుండి వేరుచేస్తూన్నట్లనిపించింది. అమ్మ తనదేఅయినట్లు గుప్పెట్లు పట్టుకున్నాడు. నాకు గట్టిగా ఏడ్వాలనిపించింది. అక్కడనుంచి చల్లగా జారి యివతలకు వచ్చేసేను.

చిన్నబోయి ఒంటరిగా ముందు గదిలోకి పోయేను. ఒక తెల్లటి పిల్లికూన అక్కడకువచ్చి నా విచారాన్ని పోగొట్టింది. నాసంతోషానికే ఈపిల్లికూనని దేవుడు పంపించినట్లనిపించింది. మా అమ్మ తమ్ముడిని

**నిమ్మగడ్డ స్వర్ణలత**

ఆడిస్తూ ముద్దు పెట్టుకుంటే, నేను ఈ పిల్లిపిల్లను ఆడిస్తూన్నాను. నాసంతోషాన్ని పట్టలేక నా పుస్సీని (పిల్లికూన) అమ్మకు చూపిద్దామని తీసుకువెళ్లాను. అమ్మ నన్ను పుస్సీని, తమ్ముణ్ణి ఒక్కమాటు చూచింది. ఆరోజునుంచి అమ్మకు మేము ముగ్గురము సంతానమే అన్నట్లు చూచింది.

పిల్లికూనను చూచి మొదట మా నాన్నగారు రోజు పిల్లిదర్శనం మంచిదికాదని కోప్పడ్డారు. కాని పుస్సీ 'మ్యావ్-మ్యావ్' అంటూ ఆయనచుట్టూ తిరిగేటప్పటికి, ఆయన హృదయంకూడా కరగిపోయింది. దానికి రోజూ భోజనం పెట్టేవారు. నిత్యం దానికి మాతో సహపంక్తి భోజనం అలవాటయింది. భోజనం చేసి నాకీటుమీదే మాతో... పెట్టు కునేదాన్ని. మజ్జిగ పోసుకోవడం తడువుగా 'మ్యావ్' అంటూ మూతి దగ్గర పెట్టేది.

పుస్సీనివదలి ఒక్కక్షణంకూడా వుండలేకపోయేదాన్ని. మా అమ్మ తమ్ముణ్ణి అలంకరిస్తే, పుస్సీ నాదగ్గర ముస్తాబు అయ్యేది. రాత్రి నిద్రపోయేటప్పుడుకూడా మెత్తగా, వెచ్చగా బుల్లిబొజ్జమీద పడుకోపెట్టుకొనేదాన్ని. పుస్సీని ఒంటరిగా వదలి ఎక్కడకి వెళ్లడానికీ నాకు మనస్సు ఒప్పేదికాదు. నేను లేకపోతే దానిని ఎవరైనా ఎత్తుకుపోతే, ఏ కారు క్రిందకాని పడితే, ఏకుక్కైనా దాన్ని చంపేస్తే-నేను ఎల్లా బ్రతకగలను అనిపించేది.

ఆరోజు దసరా పండుగ. మా అమ్మ సేమ్యాపాయసం, ఆవడలు చేసింది. అమ్మ పేరంటానికి పిలుచుటకు వెళ్లినది. తిరిగి వచ్చేసరికి పిల్లికూన పాయసం, ఆవడలు, అంతా వలకపోసి నాకుతూంది. మా అమ్మకు చాలాకోపమువచ్చింది. నేను చిన్నబోతానని మా నాన్నగారు ఏమీ అనకుండా ఊరుకున్నారు.

మా పిన్ని పెళ్లిట. శుభలేఖ వచ్చింది. పిన్ని అంటే నాకెంతో ఇష్టము. మా అమ్మ పురిటికి వచ్చినప్పుడు నన్ను పుస్సీని ఎంతో ప్రేమగా చూచేది. పుస్సీనికూడా పెళ్లికి తీసుకువెళ్లాలి అనుకున్నాను. 'మనము పెళ్లికి వెళ్లి వచ్చేవరకు పుస్సీని ఈ ఊరిలో అత్తయ్యగారింట్లో వుంచుదాం' అంది మా అమ్మ.

---

## వాసు చదువు

పాడుకుంటూ ఆనందించే వాడు. ఇలా ఓ వారందినాలు గడిచిపోయాయ్. జీవితం నిస్సారంగా, భారంగా గడుస్తున్నట్టుగా భావించే వాడు వాసు. కాని తనేంచేస్తాడు?

"పుస్సీని మనతోనే తీసుకు వెళ్లాల"ని నేను పట్టు పట్టేను. "పెళ్లికి వెడుతూ పిల్లిని చంకనెట్టుకొని వెడతారా" అని నాన్నగారు అన్నారు. ఇంక విధిలేక పుస్సీని మా అత్తయ్యగారింట్లో ఉంచేను, జాగ్రత్తగా చూస్తూండమని మరిమరి చెప్పేను. అప్పుడు నాకు ఏడుపు వచ్చింది. పుస్సీ కళ్లుకూడా నీళ్లతో మెరుస్తూంటే మ్యావ్ - మ్యావ్ అని ఒకటే ఏడుపు. పెళ్ళికి వెళ్ళి పదిరోజులు హాయిగా గడపి వచ్చాము. తిరిగివచ్చి పుస్సీని తెచ్చుకుందామని అత్తయ్య ఇంటికి వెళ్లేను నా పుస్సీ ఏమి బెంగపెట్టుకుందో అని భయపడుతూ వెళ్లేను. వెంటనే చెడువార్త నా చెవిని పడనే పడింది. ఆ యింటివారి కుక్క పుస్సీని ఎగబడి పొట్ట నెట్టుకుందిట. నిలువునా నీరైపోయాను. నానోట మాట రాలేదు. మా అత్తయ్య నన్ను ఎంతో ఓదార్చింది. మూడు రోజులవరకు ఒళ్లు ఎరుగని జ్వరం. పుస్సీ, పుస్సీ అని అస్తమానం పలవరింతలు. 'నువ్వు నీ తమ్ముడినే ప్రేమించటము మంచిది. జంతువులతో నీకు ఇంత అధిక ప్రేమ ఉండడం మంచిది కాదు. జరిగినది మంచికే' అని ఎవరో సందేశమిచ్చినట్లు అనిపించింది. అప్పటినుండి క్రమంగా మా తమ్ముణ్ణే ప్రేమించడం మొదలు పెట్టేను.

ఇప్పటికీ మా మేనత్త అంటూనే ఉంటుంది: "కోడలా నీ పుస్సీని మా పప్పీ చంపిందని కోపమా? మాయింటికే రావడం మానుకొన్నావు. మా అబ్బాయిని పెళ్లాడుతావా?"

ఏం సమాధానం చెప్పాలో ఇంకా ఆలోచిస్తూనే వున్నాను. ★

# ప్రమాదవశాత్తు మరణించింది!

(35-వ పేజీ తరువాయి)

సహజప్రవృత్తుల్ని అణగద్రొక్కుకున్నప్పుడు వాటిని మంచిమార్గాల్లోకి సబ్లిమేట్ చెయ్యకపోతే, ఇలాంటి విషమపరిణామాలకు దారితీస్తాయి.

ఎన్ని కష్టాలన్నా భరించింది గాని, ఈ బాధని చంద్రకాంత సహించలేకపోయింది.

రాత్రి భర్త కాళ్ళమీద పడి, ఏడ్చి, విషయమంతా పూసగ్రుచ్చినట్టు చెప్పింది.

"ఏతే నన్నేం చెయ్యమంటావ్? నీకోసం మావాళ్ళతో తగవులాట ఎక్కడ పెంచుకోను? ఏదో నీచాకచక్యంతో నువ్వే సర్దుకుపోవాలి. అయినా ఎప్పుడూ ఆడవాళ్ళ మానాన్ని రక్షిస్తూ కూచోడమేనా మా పని? ఎవరిమానం వాళ్ళు కాపాడుకోవాలంతే!" అని కసిరాడు.

చంద్రకాంత కన్నీటితో తడిసిన తలగడా తన గుండెల్లో దాచుకుంది.

* * *

వారంరోజుల పనిమీద సర్వేశ్వరరావు బొంబాయి వెళ్ళడంతో కథ క్లయిమాక్సు అందుకుంది.

ఆ వారంరోజుల్లోనే తండ్రీ కూతురూ, చంద్రకాంతమీద కసితీర్చుకున్నారు. ఒకనాటి రాత్రి ఆ యింట్లో బిగ్గరగా ఏడుపులూ, పెడబొబ్బలూ, పిడిగ్రుద్దులూ వినపడ్డాయి ఇరుగుపొరుగువారికి. మరునాడు పొద్దున్నే వాళ్లకి నీళ్ళూ, కాఫీ సిద్ధమవలేదు. వీధికూడా శుభ్రం కాలేదు.

ఇంకా లేవలేదనుకుని చంద్రకాంత గదిలోకి వెళ్లారు. ఆమె అక్కడ లేదు.

ఇంటిల్లిపాదీ లేచి ఇల్లూ, దొడ్డీ, బావీ వెతికారు. కాని కనపడలేదు.

చివరికి ఊరిబయట చెర్లో దొరికింది చంద్రకాంత శవం.

ఆ దృశ్యాన్ని ఇప్పటికీ మరువలేను. నిర్మలమైన ఆమె మొహంమీద ముత్యాల్లా మెరిసే నీటిబిందువులూ, నల్లని ముంగురులూ, వాడని ఆ తేజస్సు, చంద్రబింబం వంటి కాంతీని.

తర్వాతకథ ఊహించుకోలేనంత కష్టమైందికాదు.

శవపంచాయతీలో "ప్రమాదవశాత్తు మరణం" పొందినదని తేలింది.

"మా వంశానికి తీరని కళంకం తెచ్చింది, పాతకి" అని ఆ కుటుంబీకులు ఇప్పటికీ ప్రచారం చెయ్యడం మాత్రం నిజం! ★

మహిళామణులకు మహత్తర సేవ

అర్ధశతాబ్దికి పైగా చేయుచున్న అసమాన ఔషధము




ప్రసిద్ధ గర్భాశయ రోగ నివారిణి

అన్ని మందుల షాపులలో దొరికును

కేసరి కుటీరం లిమిటెడ్

మద్రాసు-14

తెలుగుజిల్లాలకు, నైజాముకు ఏజంట్లు:

శ్రీ సీతారాం జనరల్ స్టోర్సు

ప్రతిభగల నంజున్దరావు పండ్లనాడి గారి అగత్యమైన కుటుంబ ఔషధములు

| | |
|---|---|
| కాస్మస్ | కస్తూరి మాత్రలు...సీసా 0-6-0 |
| కల్జక్ | గోరోజన మాత్రలు... „ 0-8-0 |
| బాలక్స్ | విరేచనమగుటకు మాత్రలు... „ 0-6-0 |

మా మందుల పూర్తి జాబితాకు వ్రాయుడు

యునైటెడ్ కేసరీ, బందరు రోడ్, మద్రాసు / విజయవాడ.

కౌంట్ ఆఫ్ మాంటిక్రిస్టో

రెండు భాగములు

ఒక్కొక్క భాగం

వెల రూ. 3 8-0

పోస్టుఖర్చు ప్రత్యేకం.

ఆంధ్రగ్రంథమాల,

మద్రాసు-1.